# పెట్టిపుట్టినివాళ్ళు



చంద్రం

పెద్దకథ

**అవతారం పూర్తిపేరు కృష్ణావతారం కాని, అతన్నెవ్వరూ కృష్ణావతారం అని పూర్తిపేరుతో పిలవరు. అంతా అవతారం అనే పిలుస్తారు.**

వాళ్ళ అయ్యగారు కూడా అవసరం వచ్చి పిలిచినప్పుడు "మిస్టర్ అవ్‌టారం" అనే పిలుస్తాడు. అవతారం అన్న తెలుగు పేరు ఆంగ్ల భాషలోకి రూపాంతరం చెందినప్పుడు అవ్‌టారంగా మారుతుందని ఆయన భావం.

అయ్యగారంటే ఒళ్ళుమంట అవతారానికి.

అయ్యగారి కుటుంబంలో యిటు ఏడు తరాలు, అటు ఏడు తరాలు ఎవ్వరూ ఇంగ్లీషు చదువులు చదువుకోకపోయినా, ఏదో పురాకృత పుణ్యంవల్ల ఈయన చదువుకున్నాడు. అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టూ ఎక్కి రిటైరు అయ్యిపోయే సమయానికి కాస్త ముందుగా "అయ్యగారు" కాగలిగాడు. అంతవరకు బాగానే ఉంది. కాని తెలుగన్నా, తెలుగువారన్నా ఆయనికి సుతరాం గిట్టదు. అసలు దేశ భాషలంటేనే చిన్న చూపు. ఆఫీసరయినవాడు ఇంగ్లీషులోనే మాట్లాడాలని ఆయన ఉద్దేశ్యం. ఇంటిదగ్గర అక్షరం ముక్క రాని భార్యతో ఏ భాషలో మాట్లాడతాడో తెలీదుగాని, ఆఫీసులో తనకు తెలుగు భాష తెలీనంత చిత్రంగా ప్రవర్తిస్తాడు. అందరితోనూ ఇంగ్లీషులోనే మాట్లాడతాడు. ఆఖరికి జవానుతో మాట్లాడవలసి వచ్చినా, ఇంగ్లీషులోనే అతనికి బోధపడేలా చెప్పటానికి అవస్థపడుతుంటాడు. పొరపాటున కూడా తెలుగు మాట నోటమ్మట జారనివ్వడు. ముచ్చటయిన తెలుగు పేర్లను యింగ్లీషులోకి మార్చి కర్కశంగా ఉచ్చరిస్తుంటాడు. అది నచ్చదు అవతారానికి.

అయ్యగారు తన్ను 'మిస్టర్ అవ్‌టారం' అని సంబోధించినప్పుడల్లా అవతారానికి అపరిమితమైన కోపం వస్తుంది. ఒకటి రెండు సార్లు అలా పిలవ్వద్దని చెప్పేద్దామని గూడా అనుకున్నాడు. కాని, తన పై అధికారి నిర్మొహమాటంగా మాటాడేస్తే ఎటు తిరిగి ఎటొస్తుందో అని కోపాన్ని దిగమింగుకుని, తన్ను తాను కంట్రోలు చేసుకున్నాడుగాని, అనాలనుకున్న మాట పైకి అనలేకపోయాడు.

అయ్యగారంటే **అవతారానికంత కోపం ఉండ**టానికి కారణం ఆయన తన్ను అవ్‌టారం అని పిలవటం ఒక్కటేకాదు. అధికారం చేతిలో ఉంది కదా అని క్రిందుమీదులు చూడకుండా, యుక్తాయుక్త జ్ఞానం లేకుండా ఆయన విడిసిపడుతున్నాడని అవతారం భావం.

ఎంతో అవసరం వచ్చి ఫెస్టివల్ అడ్వాన్స్, లోన్ పెట్టినప్పుడు ఒకంతట గ్రాంటుచెయ్యడాయన. తన జేబులో డబ్బు తీసి పూరికనే ఇస్తున్నట్టు ఆయనెందుకంత బాధపడిపోతాడో ఎంత బుర్రబద్దలు కొట్టుకున్నా అర్థంకాదు అవతారానికి. ముఖ్యమయిన పనుంటేనేగాని, ఎవ్వరూ అడ్వాన్సు తీసుకోరన్న సంగతి అందరికీ తెలుసు. అడ్వాన్సంటే ముందిచ్చి, తర్వాత జీతంలో కట్ చేసుకుంటారు. అంతేగాని పూరికనే యివ్వరుకదా, సరదాగా తీసుకొని జల్సాగా ఖర్చుపెట్టేసుకుంటారనటానికి!

కాజువల్ లీవ్ పెట్టుకున్నా **అంతే. అవకాశం** వున్నా వెంటనే యివ్వడు. ఎన్నో యక్ష ప్రశ్నలు అడిగి, ఆరాలు తీసి చివరికి తప్పదన్నట్టుగా నాలుగు రోజులు అడిగిన వాడికి రెండ్రోజులిస్తాడు. అదీ ఏడ్చుకుంటూ. ఇలాంటి మనస్తత్వం నచ్చదు అవతారానికి.

అవతారం ఏ ఆఫీసులో పనిచేస్తున్నాడన్నది మన కనవసరం. ఏ డిపార్టుమెంటో కూడామన కనవసరమే. ఒకానొక ఆఫీసులో అవతారం ఒక మూడవ తరగతి సాధారణ గుమాస్తాగా పనిచేస్తున్నాడని చెప్పుకుంటే చాలు ప్రస్తుతానికి.

మనిషన్న తర్వాత ప్రతి ఒక్కడికీ ఏవో కొన్ని యిబ్బందులుంటాయ్. అవతారానికి పుట్టిందగ్గర్నుంచే యిబ్బందులే. ఆర్థిక యిబ్బందులు. పెళ్ళి కాకముందు నిరుద్యోగిగా ఉండి యిబ్బందులు పడ్డాడు. పెళ్ళయిన తర్వాత ఉద్యోగంలో ఉండే యిబ్బందులు పడుతున్నాడు.

పెళ్ళాం, పిల్లలు, సంసార బాధ్యతలు ఉన్న గుమాస్తాగాడు ఆర్థికంగా యిబ్బందుల్ని ఎదుర్కొంటున్నాడు అన్నది గొప్పగా చెప్పుకొని సంతోషించవలసిన విశేషం కాదు కాని, ఇబ్బందుల్ని ఎదుర్కోవటానికిగాను అవినీతి మార్గాన్ని అవలంబించటం అంత మంచి పద్ధతికాదు అనంటుంటాడు అవతారం.

అవతారం భార్య ఆదిలక్ష్మి.

ఆదిలక్ష్మి దృష్టెప్పుడూ ఆ ఎదిరింట్లో ఉంటున్న రంగారావు సంసారం మీదే ఉంటుంది.

"ఆ రంగారావుకీ మీకొచ్చినంత జీతమే వస్తుందట. వాళ్ళ సంసారం చూశారా! మనం రెండు గదుల పాత పెంకుటింట్లో కాపరంచేస్తుంటే వాళ్ళు నాలుగ్గదులున్న కొత్త డాబాలో ఉంటున్నారు. ఇంటినిండా ఖరీదయిన సామాను. అతనెప్పుడూ టెర్లిన్ బట్టలే వేసుకుంటాడు. ఆవిడ ఇంటి దగ్గర కూడా ఖరీదయిన చీరలే కడుతుంది. పిల్లలు పూటకో డ్రస్సు మారుస్తారు. ఇంట్లో పనిమనిషి. ఆయనకి స్కూటరు. రోజూ పిండివంటలు. రోజు విడిచి రోజు సినిమా . . కారణం ఏమిటంటారు?" అని భార్య ప్రశ్నించినప్పుడు అనర్గళంగా అరగంటసేపు లెక్చరిచ్చాడు అవతారం.

అంతా విన్న తర్వాత ఆదిలక్ష్మి అయితే ఏమీ అనలేదుగాని, రంగారావుతో పోల్చి చూసి, తనని అసమర్థుడిగా జమకట్టదుగదా ఈమె— అన్న అనుమానం అవతారానికి వచ్చింది.

రంగారావుతో అవతారానికి పరిచయం ఉంది. పనిచేస్తున్న ఆఫీసులు వేరుగాని అతనూ గుమాస్తాయే. తనూ గుమాస్తాయే.

ప్రతి నెలా జీతానికి యిమ్మడి ముమ్మడిగా పై మామూళ్ళు పంచుకొంటుంటారు రంగారావు పనిచేస్తున్న ఆఫీసువాళ్ళు.

అవతారానికి జీతం తప్ప మరో పైసా ఎక్కువ వచ్చే అవకాశంలేదు.

కొత్తలో ఒక రోజు ఉదయం . . . రంగారావు కాఫీకని ఆహ్వానించి బోర్నవిటా యిచ్చాడు అవతారానికి.

బోర్నవిటా తాగేసి వెంటనే వచ్చెయ్యటం బావుండదని, కాస్సేపక్కడే పేము కుర్చీలో కూర్చున్నాడు అవతారం. పూరికనే కూచోవటం కూడా యిబ్బందిగానే ఉంటుంది. అందుకే ఆ మాటా ఈ మాటా చెప్పసాగాడు.

రంగారావు చాలా కలుపుగోలు మనిషి. అతను చాలా హుషారుగా మాట్లాడసాగాడు. అరగంట యిట్టే గడిచిపోయింది. ఒకర్నిమించొకరు పోటీలు పడి మాట్లాడసాగారు. ఉన్నట్టుండి సంభాషణ ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాల మీదికి పోయింది.

రంగారావుకి మొహమాటం లేదు. దాపరికం

అంతకన్నా లేదు. తాను లంచం తీసుకొంటున్న సంగతి నిస్సంకోచంగా చెప్పేశాడు అవతారానికి. లంచం తీసుకోవటం అవినీతి, చట్టప్రకారం నేరం అన్న సంగతి అతనికీ తెలుసు. అంచేతే అదేమాట అవతారం అన్నప్పుడు చిన్నగా నవ్వేశాడు.

"నే నొక్కడ్నే మడికట్టుక్కూచున్నంత మాత్రాన దేశంలో లంచగొండితనం రూపుమాసి పోదు. అదీగాక నాపై వాడు తీసుకొంటున్నప్పుడు నేను తీసుకోనంటే అది నేరం అవుతుంది. తీసుకున్నందువల్ల అటు ఇచ్చేవాడికీ తృప్తిగా ఉంటుంది. ఇటు మన బ్రతుకులూ బాగు పడతాయ్" అన్నాడు రంగారావు తాపీగా.

"ఏమైనా లంచం తీసుకోవటం మంచి పని కాదు" అన్నాడు అవతారం మరో మాటేదీ తోచక.

రంగారావు మళ్లీ చిన్నగా, అందంగా నవ్వేశాడు.

"మీకా అవకాశం లేదు కాబట్టి మీరామాట అనగల్గుతున్నారు".

రంగారావు అన్నమాట నిజమా ? అవకాశం ఉంటే తనూ అతనిలాగే లంచం తీసుకుంటాడా?

అదే విషయం గురించి ఆలోచించుకొంటూ, శలవు తీసుకొని వచ్చేశాడు అవతారం.

ఆ తర్వాత గూడా చాలాసార్లు కాఫీకి ఆహ్వా నించాడు, రంగారావు అవతారాన్ని. కాని, అవతారం వెళ్లలేదు. ప్రతిసారీ ఏదో వంక చెప్పి తప్పించు కొనేవాడు.

తనైతే వాళ్లింటికి వెళ్లటం మానుకున్నాడు గాని, వాళ్ల ఉనికి అనుక్షణం తన స్థితిని గుర్తు చేస్తూ బాధపెడుతూనే ఉంది అవతారానికి.

మాటిమాటికీ బుర్రు బుర్రున శబ్దం చేస్తు కొంటూ స్కూటర్ మీద ఆఫీసుకీ ఇంటికీ తిరుగుతుంటాడు రంగారావు, ఒకటి రెండు సార్లు దార్లో కనిపించిన అవతారాన్ని 'ఆఫీసు దగ్గర డ్రాప్ చేస్తాను, రండి' అని కూడా అన్నాడు. కాని అవతారం అంతవరకు వెళ్లటం లేదని అబద్ధం చెప్పేసి తప్పించుకున్నాడు.

తరచు తమ ఇంట్లో చేసుకున్న వంటకాలు పనిమనిషితో పంపిస్తుండేది రంగారావు భార్య బంగారమ్మ. గారెలు, బూరెలు, బొబ్బట్లు, పులిహోర, సేమ్యా.. పత్రికల్లో వస్తున్న అధునాతనమైన మరికొన్ని వంటకాలు .. ఎన్నో రకాలు పంపించేది. వాటి పేర్లే సరిగా తెలీక ఇబ్బంది పడేది ఆదిలక్ష్మి.

కొత్తలో 'బంగారమ్మగారు పంపించింది గారెలు. ఇదేదో కొత్త వంటట పేరేదో చెప్పింది. చాలా చిత్రంగా ఉంటుంది. మర్చిపోయాను తింటారా ?' అడిగింది ఆదిలక్ష్మి.

హాఁ అంటే హాఁ అని ఎగబడ్డారు పిల్లలు.

కొండంత హోలాహలాన్ని కడుపులోకి దిగమింగి 'వద్దు' అన్నాడు బాధగా అవతారం.

ఎప్పుడూ ఏదో ఒక స్పెషల్ చేసుకుంటూనే ఉండేవారు వాళ్లు. చేసుకున్న ప్రతిసారీ పంపించే వారు. వాళ్లు పంపించినదాని కోసం పిల్లలు ఎగబడి పోయేవారు. వంతులు వేసుకొని తిని పరమానందం పొందేవారు. ఎప్పుడయినా ఒక రోజు ఏమీ పంపకపోతే చాలా నిరుత్సాహపడిపోయేవారు. కటిపడేవరకూ ఇంకా పంపిస్తారు, ఇంకా పంపి స్తారు అని వెయ్యి కళ్లతో ఎదురు చూసేవారు. ఇంట్లోంచి వస్తున్న వాసనలకి నోళ్లు చప్పరించే వారు. చివరికి అదే తలంపుతో నిద్రలోకి జారి పోయేవారు. నిద్రలోకూడా అదే కలలు కనేవారేమో తెలీదుగాని, వాళ్ల పరిస్థితి చూసి, పాతాళంలోకి కృంగిపోయేవాడు అవతారం.

తనెప్పుడూ రుచి చూడకపోయినా ఆయా వంటకాల వాసనలు అవతారం ముక్కుపుటాల క్కూడా పని కలిగిస్తూనే ఉండేవి. పరధ్యాన్నంగా ఉన్నప్పుడు ఎగబీల్చటమేకాని, మనస్ఫూర్తిగా ఎగ బీల్చి ఎప్పుడూ ఆనందించలేదు, అవతారం. బాధగా ఉూర్పి, ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టు కొనేవాడు.

బంగారమ్మ కట్టుకొనే చీరల గురించి, వాణ్యత గురించి, వాటి రేట్లు గురించీ రోజూ చిత్రంగా భర్తతో చెప్తుండేది ఆదిలక్ష్మి

భార్య చెప్పిన ప్రతి దానికీ వూకొట్టి వూరు కొనేవాడు అవతారం.

రంగారావు స్కూటరు బుర్రు బుర్రుమనిపించి నప్పుడల్లా 'మోటారు సైకిలు, మోటార్ సైకిలు' అంటూ గెంతులేసుకుంటూ వీధిలోకి పరుగెత్తే వారు పిల్లలు.

ఆ వీధిలో తనకే స్కూటరుందనీ, అంతా తను స్కూటర్ మీద వెళ్లటంచూడాలనీ రంగారావు మరీ బుర్రు బుర్రు మనిపిస్తున్నాడనీ అవతారం అనుమానం.

ఒక రోజు రాత్రి నిద్రబోయేటప్పుడు ఈ విషయాలు గుర్తొచ్చి నిద్రపోవటం మానేసి, వీటి గురించే తీవ్రంగా ఆలోచించేవాడు.

ప్రతీ రోజూ భార్య ఎవరి సంసారం గురించో గొప్పగా పొగుడుతూ చెప్పటం చిరాకు కలిగించేది అవతారానికి. కాని కొద్దిసేపు నెమ్మదిగా ఆలోచిస్తే, చిరాక్కు బదులు జాలి కలిగేది భార్యమీదతనికి.

బంగారమ్మ ఖరీదైన బట్టలు కట్టుకుందని చెప్పేదిగాని ఆదిలక్ష్మి తనకలాంటివి కొనమని ఎప్పుడూ అనలేదు. కొనలేదని భర్తని సాధించనూ లేదు. ఖరీదయిన చీరెలు కట్టుకోవాలన్న కోరిక లోపల ఉంటే ఉండొచ్చేమోగాని ఆదిలక్ష్మికి, తను జీవితంలో బంగారమ్మ కట్టిన చీరల్లాంటివి కట్టగలనన్న ఆశ ఆమెకి లేదు.

ఎప్పుడో పెళ్లికి కొన్న పట్టుచీరే ఆమె ఇంతవరకు



కట్టుకున్న చీరల్లో కొన్ని ఖరీదైనవి. మిగిలినవన్నీ మామూలు చీరలే. సాదాని చవక రకాలవి. ఆదిలక్ష్మి కట్టే చీరలూ, బంగారమ్మ పనిమనిషి కట్టే చీరలూ ఇంచుమించు ఒక్కలాగే వుంటాయి.

ఎదురింటివాళ్ళకి పనిమనిషి వుండి, తమ ఇంట్లో


అక్కినేని, ఎన్టీఆర్, శోభన్, కృష్ణ, జమున, వాణిశ్రీ, శారద, విజయనిర్మల, మంజుల, భారతి, లక్ష్మి, లత కార్డు సైజులో గల పై తారల ఫోటోలలో మీకు ఎవరి ఫోటో కావాలన్నా ఫోటోకి మూడురూపాయల చొప్పున ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి. మనియార్డరు ఫారం కూపనుపై మీకు కావలసిన తారపేరు వ్రాసి మీ అడ్రసును పెద్ద అక్షరాలతో వ్రాయండి. వి.పి.పి. పద్ధతి లేదు.

వై.కె.మూర్తి, దాసరివారివీధి, విజయవాడ-2.


# పెట్టి పుట్టని వాళ్ళు

ఇంటెడు చాకిరీ చేసుకోవటం—పైకి చెప్పకపోయినా లోపలబాధగానే వుంటుంది. ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఇబ్బందులు గుర్తించి, పురిటిరోజుల్లో కూడా పనిమనిషిని పెట్టనిచ్చేదికాదు ఆదిలక్ష్మి.

భార్యను సుఖపెట్టలేక పోతున్నానే అన్న ఆలోచన అవతారాన్ని చాలా బాధ పెట్టింది.

మొదట్లో బంగారమ్మ పంపించే పదార్థాలకోసం పిల్లలు ఎగపడుతుంటే వాళ్ళమీద కోపం, అసహ్యం కలిగినయ్, అవతారానికి. 'దేబిరిగొట్టు మొహాల్లారా! మీ కరువుకు తగ్గట్టుగానే వున్నాయి మీ బ్రతుకులు' అని అర్థం శుభం తెలీని ఆ పసిపిల్లల్ని తిట్టాడు. కూడాను. ఏడాదికి ఒక్కసారి పెద్ద పండుగనాడు కూడా—ఇంట్లో ఒక్క పిండివంట కూడా వండించ లేని తన అసమర్థతవల్లనే వాళ్ళలా తయారయ్యారన్న సంగతి గుర్తొచ్చి తనమీద తనకే అసహ్యం కలిగింది, అవతారానికి. తన అసమర్థతని తనే నిందించుకున్నాడు.

> "ఇలా జీవించు..."
>
> — 'శ్రీధర'
>
> అందాన్ని వీక్షించు
> ఆనందాన్ని కాంక్షించు
> పరిధుల్ని పరీక్షించు
> సమస్యల్ని సమీక్షించు
> బాధ్యతల్ని భరించు
> కాసిని కన్నీళ్ళనీ వరించు
> అలా జీవితాన్ని జీవించు

ఒకరోజున రెండోవాడు తెల్ల టెరీకాటన్ చొక్కా తొడుక్కున్నాడు. ముట్టుకుంటే ఎక్కడ నలిగిపోతుందో అని మిగతా పిల్లలెవ్వర్నీ దగ్గర చేరనివ్వటంలేదు. తనుకూడా చేతులు తగిలితే ఎక్కడ మాసిపోతుందో అని పైకెత్తి పట్టుకొని నడవసాగాడు.

అదిచూసి భార్యని పిలిచి "ఎక్కడిదే ?" అనడిగాడు అవతారం.

"బంగారమ్మ గారిచ్చింది" అంది ఆదిలక్ష్మి.

'బంగారమ్మగారివ్వటం ఏమిటి ?'

వాళ్ళబ్బాయికని తెచ్చారట రెడిమేడ్ షాపులో. నాలుగురోజులు తొడిగి, బిగువుగా వుందని తొడగటం మానేశాడట ఆ అబ్బాయి. మగపిల్లాడు ఒక్కడే కదా వాళ్ళకి. పెట్టె అడుగున పడి నగిలిపోవటమే కదా! మీ వాడికి తొడగండి అనిచ్చిందావిడ.

రంగారావు దంపతులకు ఒక మగపిల్లాడు,. ఇద్దరాడపిల్లలు ఆసంగతి ఆదివరకే తెలును అవతారానికి

"ఐనా అలాంటివన్నీ ఎందుకు తీసుకుంటావ్ నువ్వు ?" అన్నాడు అవతారం. ఆమాట భార్యను మందలిస్తున్నట్టుగా అనలే దవతారం. కోపం అంతకన్నాలేదు. బాధగా అన్నాడు.

"తీసుకోకపోతే ఏమన్నా అనుకొంటుందని" అని సమాధానం చెప్పింది ఆదిలక్ష్మి.

ఆ మాట నిజమే అనుకున్నాడు అవతారం.

వరసగా నలుగురు మగపిల్లలు అవతారానికి రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల్లా.

నలుగురు పుట్టింతర్వాత కూడా 'ఆపరేషన్' చేయించుకోమంటే "ఆడపిల్ల లేకుండా ఎలాగండీ ?' అని గునిసింది ఆదిలక్ష్మి.

"హోసి పిచ్చి మొహమా ! ఆడపిల్ల వుంటే బాగానే వుంటుందిగాని, ఆ పిల్లని పెంచి పెద్దచేసి పెళ్లి చేయాలంటే ఎంత కష్టమైన పనో తెలుసా ? ఇంట్లో కూచునే దానివి నీకేం తెలుస్తుంది ? ఎంతో మంది ఆడ పిల్లల తల్లితండ్రులు చిప్పాకర్రా చేతపుచ్చుకొని, బజార్లమ్మట తిరుగుతున్నారు. ఐనా ఈసారి మాత్రం ఆడపిల్ల పుడుతుందన్న గ్యారంటీ ఏమిటి ? మళ్లీ మగపిల్లాడే పుట్టొస్తేనో !" ... ఆ తర్వాత కుటుంబభారం వహించటం చాలాకష్టం. అన్న అర్థం స్ఫురించింది అవతారం ఆఖరయింలో.




ఐనా ఆదిలక్ష్మి ఆపరేషన్ చేయించుకోవటానికి యిష్టం చూపించలేకపోయింది.

ఇంకెలాగూ లాభం లేదనుకొని, తనే కుటుంబ నియంత్రణ శిబిరానికి వెళ్లి, ఆపరేషన్ చేయించు కొచ్చేశాడు అవతారం.

నలుగురూ రత్నాల్లా మగపిల్లలే. ఆ విషయంలో చాలామంది అవతారాన్ని చూసి అసూయపడు తుంటారు. అవతారం గూడా తన సంతానాన్ని చూసి అప్పుడప్పుడు మురిసిపోతుంటాడు. అంతకన్న అతను జీవితంలో గర్వించతగ్గ విషయం మరోటిలేదు.

ఐనా అప్పుడప్పుడు అనుకొంటుంటాడ వతారం—"ఈ నలుగురు పిల్లల్నీ సక్రమంగా పెంచి పెద్దచేసి, ప్రయోజకుల్ని చెయ్యగలనా ?" అని.

పెద్ద పెద్ద చదువులు చెప్పించి ఆఫీసర్లని చెయ్యటం ఎలాగూ నావల్ల అయ్యేపని కాదు. కనీసం తిండికి, గుడ్డకు లోటు రాకుండానైనా చూసు కోకపోతే ఎలా ? అని విచారిస్తుంటాడు.

తనస్థితిగతులేమిటో తనకు తెలుసు. తన భార్యకి తెలుసు. ఈ పరిస్థితిలో ఇంతకన్నా గొప్పగా బతక లేమన్న సంగతి ఇద్దరికీ తెలుసు. "నా భర్త చేతకాని వాడు అసమర్థుడు. నన్నూ,పిల్లల్నీ యిబ్బంది పెట్టే స్తున్నాడు" అన్నభావం ఆదిలక్ష్మి ఎప్పుడూ వ్యక్తం చెయ్యలేదు. చెయ్యదుకూడాను. కాని పెళ్లాం పిల్లల్ని సుఖపెట్టలేక పోతున్నానే అన్నబాధ తనక్కలక్కుండా ఎలా వుంటుంది.

అదే విషయం గురించి తీవ్రంగా ఆలోచించి, చాలా రాత్రులు నిద్రకు దూరమయ్యాడు అవతారం.

తను జీవితంలో అంతన్న ఎక్కువ సుఖపడింది ఎప్పుడూలేదు. కొన్నాళ్ళ సుఖపడి, తర్వాత కష్ట పడాలంటే బాధగా వుంటుంది. కాని తనకలాంటి బాదేమీ లేదిప్పుడు. ఆదిలక్ష్మి కూడా అన్ని విధాలా తన కనుకూలంగానే వుంటుంది. ఉండీ లేదనకుండా ఎలాగో రోజులు నెట్టుకొస్తున్నారు. మనకిలేదు అన్న విషయమ్మై ప్రత్యేకంగా బాధపడింది ఎప్పుడూలేదు. కాని, రంగారావు వచ్చి ఈ ఎదురింట్లో కాపురం పెట్టిం తర్వాత తనకీ కొత్త సమస్య వచ్చి పడింది.

అవినీతో, అన్యాయమో, అక్రమమో— తనకన వసరం. రంగారావు డబ్బు సంపాదిస్తున్నాడు. అనుభ విస్తున్నాడు. అంతవరకు బాగానే వుంది. తనకెలాంటి విష్టమూ లేదు. కాని వాళ్ళావిడ బంగారమ్మ ప్రతి రోజా అదీయిదీ తన యింటికి పంపించటం చాలా బాధాకరమైన విషయం. ఇరుగు పొరుగు అన్న తర్వాత యిలాంటివి, యిచ్చి పుచ్చుకోవటాలు సాధారణంగా వుంటూ వుంటాయ్. వాళ్ళు అవీయివీ పంపిస్తున్నప్పుడు తమ యింటి నుంచి కూడా అప్పు డప్పుడు ఏవేనా పంపిస్తుంటే అంత బాధగా వుండదు. సమాన హోదాలో వుంటుంది. కాని ప్రతిసారి వాళ్లే పంపించటం, తామేదీ పంపించలేక పోవటం, వాళ్ళు పంపించే వాటి కోసం తమ పిల్లలు తహతహ లాడిపోవటం. . . ఇదేమీ బాగోలేదు. ఈ పరిస్థితి ఎక్కువ కాలం సాగటానికి వీల్లేదు. పిల్లలు పెద్ద వాళ్లవుతున్నారు. బుద్ధి తెలిసొస్తోంది. ఇలాంటి వన్నీ వాళ్ల దృష్టిలో పడితే యింక తనకి విలువే ముంటుంది? పిల్లల దృష్టిలో కూడా అసమర్థు డిగా గుర్తించబడటం తనకే మంచిది కాదు. వాళ్లకీ శ్రేయస్కరం కాదు.

రెండు రాత్రులు నిద్రమాని, తీవ్రంగా ఆలో చించి, ఒక గట్టి నిర్ణయానికొచ్చాడు అవతారం. దానికి పరిష్కారమార్గం యిల్లు మార్చటం ఒక్కటే.

అవతారం వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఆదిలక్ష్మి సహృదయంతో అర్థం చేసుకుని సమర్థించింది.

కాని ఎన్నాళ్లనుంచో వుంటున్న యిల్లు వున్న పళంగా వదిలిపెట్టి వెళ్లిపోవాలంటే ఆ దంపతులకు చాలా బాధ కలిగింది. ఐనా తప్పదు కదా!

ఆఫీసుకు యింత దగ్గర్లో వున్న యిల్లు ఈ అద్దెకి దొరకటం అసాధ్యం. ఇదైనా ఎప్పుడో మొదట్లో దిగినప్పుడు నిర్ణయించిన రేటు కాబట్టి తక్కువ. యిప్పుడు దాని రేటు కూడా పెంచేస్తాడు యింటాయన.

ఇల్లు కోసం రెండు రోజులు తెగ తిరిగేశాడు అవతారం. ఎక్కువ అద్దె తను భరించలేడు. తక్కువ అద్దెకి ఆఫీసుకు దగ్గర్లో యిల్లు కావాలంటే దొర కదు. అంచేత కాస్త దూరంగా వున్న యిల్లే తీసు కున్నాడు. అద్దె పాతయింటికిచ్చినంతే. బాగానే వుంది. కాని సౌకర్యాలు అంత బాగా లేవు. పైగా తనకాఫీ సుకు దూరం. పెద్ద పిల్లలిద్దరికీ ఎలిమెంటరీస్కూలు దూరం. తనెలాగో బాధ పడగలడు. కాని పసివెధవలు వాళ్ల గురించే ఆలోచించాల్సి వస్తోంది. నాల్రో జులు పోయింతర్వాత వీలు చూసుకుని దగ్గర్లోవున్న స్కూల్లోకి వీళ్లని మార్పించెయ్యాలి. అందాకా తప్పదుమరి. ఇదంతా వాళ్ల మంచి కోరేకదా!

ఇల్లు మారేటప్పుడు బంగారమ్మతో చెప్పి రావటానికెళ్లింది ఆదిలక్ష్మి.

"అయ్యో అంతదూరం వెళ్లిపోతున్నారేమమ్మా" అని నొచ్చుకుంది. బంగారమ్మ.

"ఈ యిల్లు చాలా పాతబడిపోయిందండి. బాగో లేదు. " అంది ఆదిలక్ష్మి.

ఇల్లు గుర్తులన్నీ చెప్పి "ఒకసారి రండి చూద్దురు గాని" అంది ఆదిలక్ష్మి మాటవరసకు.

"మీరు కూడా అప్పుడప్పుడు వస్తుండండి" అంది బంగారమ్మ కూడాను.

స్వంత వూరునీ, అయిన వాళ్లనందర్నీ వదలి పెట్టి, పరదేశం వెళ్లి పోతున్నంత బాధగా, పాత యింటిని వదిలిపెట్టి కొత్త యింట్లో ప్రవేశిం చారు అవతారం దంపతులు పిల్లలతో.

* * *

కొత్త యింటిలో ప్రవేశించటంతో పాత సమస్య లన్నీ పరిష్కారమై పోతాయని ఆశించాడు అవతారం. అతను ఆశించినట్టుగానే పాత సమస్యలన్నీ పరిష్కార మయిపోయినయ్. కాని మరో కొత్త సమస్య వచ్చి పడిందతనికి. పూర్తిగా కొత్త సమస్య. అతను కలలోనైనా వూహించని సమస్య.

పాత యింట్లో బంగారమ్మ తరచూ అవీయివీ పంపిస్తుంటేతిని, రుచిమరిగారు పిల్లలు.ఒక్కరోజున అవిడేమీ పంపకపోతే చాలా బాధగా వుండేది వాళ్లకి. అలాంటిదిప్పుడు ఆవిడ పంపిస్తుందన్న ఆశే లేకుండా పోయింది. పిల్లలు బాగా నిరుత్సాహపడిపోయారు.



"మేష్టారు రాలేద్రా – అంచేత మనకి పరీక్ష లేదుట– వచ్చేవారం పెడ్తార్ట !!"

"వచ్చేం – అలా అయితే మనం చది విందంతా ఇంకో వారం రోజులు జ్ఞాపకం ఉంచుకోవాలన్నమాట ?—"

---

అర్థం, పర్థం, అన్నెంపున్నెం ఎరగని వయస్సు. ఇది మంచి, యిది చెడు అన్న విచక్షణ తెలివి పసితనం. కావాలన్నది లభించక పోతే నిరుత్సాహం, బాధ. రుచి తెలిసిన పదార్థాల్ని తినాలన్న తహతహ.

ఆ ప్రాంతంలోవున్నవాళ్లంతా పూటకిగడవనివాళ్ళే.

నాలుగు రోజులు ఎలాగో ఓపికపట్టారు పిల్లలు. ఐదో రోజున స్కూలునుంచి వస్తూ బంగారమ్మ గారింటికి వెళ్లారు పెద్ద పిల్లలిద్దరు.

ఆలస్యంగా యింటికి వచ్చిన పిల్లల్ని "ఎక్కడి కెళ్లార్రా?" అనడిగింది ఆదిలక్ష్మి.

"బంగారమ్మగారింటికి" అని నిజం చెప్పేశారు పిల్లలు.

అక్కడికి వెళ్లటంతప్పు అన్నసంగతివాళ్ళకి తెలీదు.

"అమ్మా! మరేమో బంగారమ్మగారు అన్న య్యకీ, నాకూ పకోడీలు పెట్టింది." అన్నాడు అంత ముఖం చేసుకుని రెండోవాడు.

పిల్లల పరిస్థితికి జాలి కలిగింది ఆదిలక్ష్మికి. దుఃఖం పెల్లుబికివచ్చింది. ఏమనటానికీ నోట్రాలేదు.

"అక్కడికెళ్లకండమ్మా తప్పు" అని మాత్రం అంది అతి కష్టం మీద.

అక్కడికి వెళ్లటం ఎందుకు తప్పో ఆ పసివాళ్ల మనస్సుకు అర్థం కాలేదు.

ఆ తర్వాత రోజున కూడా బంగారమ్మ గారింటికి వెళ్లి వచ్చారు పిల్లలు.

ఈ సారి కాస్త గట్టిగానే చెప్పింది ఆదిలక్ష్మి.

కాని, పిల్లలు బంగారమ్మగారింటికి వెళ్లటం మానలేదు. పైగా తల్లితో "మేం బంగారమ్మ గారింటికి వెళ్లలేదు. ఇంతసేపూ అక్కడ ఆడుకొని వచ్చాం." అని అబద్ధం చెప్పసాగారు.

ఇంక చేసేది లేక పరిస్థితి విషమించుతోందని భర్తతో చెప్పింది ఆదిలక్ష్మి.

అవతారానికి చిర్రెత్తుకొచ్చింది. సైకిలుతీదేమో

# వారఫలం

— మహేష్

## 3-5-1974 శుక్రవారం మొదలు 9-5-1974 గురువారం వరకు

మేషం:— వృత్తిలో పోటీవారి పోటీ జరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అనవసరమయిన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి విలాస వస్తువులు కొంటారు.

మిథునం:— సామాన్యమైన పనులకుకూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాల బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— అనుకూలమైన వార్తలను వింటారు సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం:— రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనకరమైన పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కన్య:- వృత్తి వ్యాపారాలు బా... టాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభించగలదు. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అలంకార వస్తువులు కొంటారు.

తుల:— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం:— వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. వృత్తిలో ప్రయాస కల్గుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. ప్రయాణాల ఫలిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది నూతన విషయాలను తెలుసుకుంటారు.

ధనుస్సు— వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

మకరం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెలుసు

---

అంత దూరం ఆఫీసుకి కాలినడకనే వెళ్లి రావటం అతనికి చాలా బాధగా వుంది. పైగా అప్పుడే ఆఫీసు నుంచి వచ్చాడేమో ఆ మంటలో చెరో రెండ వడ్డించేసు పిల్లలమీద. ఆ తర్వాత అనవసరంగా పిల్లల్ని చెయ్యి చేసుకున్నానే అని చాలా సేపు బాధపడ్డాడు కూడాను.

ఆ తర్వాత పిల్లలు బంగారమ్మగారింటికి వెళ్లటం మానేశారు. కాని, రోజూ తల్లిని "అమ్మా అది చెయ్యవే ఇది చెయ్యవే" అని వేపుకు తినెయ్య సాగారు. అది చాలా దుర్భరమై పోయింది ఆదిలక్ష్మికి.

"ఈ పిల్లలతో వేగలేకుండా వున్నాను" అని భర్తతో మొరపెట్టుకుంది చాలా సార్లు

కాని అవతారం మాత్రం ఏం చెయ్యగలడు? విని వూరుకున్నాడు. తినే వయస్సులో పిల్లలకి పెట్టలేక పోతున్నామే అని బాధపడ్డాడు. తన అసమర్థతని పదేపదే నిందించుకున్నాడు. ఎంతో విచారించాడు. కాని, ఏమీ చెయ్యలేక పోయాడు.

రోజులు గడుస్తున్నయ్. ఏదో పండుగ వచ్చింది. అవతారం యింట్లో పండుగ రోజుకీ మామూలు రోజుకీ తేడా ఏమీ వుండదు.

"పండుగ నాడు కూడా ఏమీ వండవేంటి?" తల్లిని నిలేసి అడిగాడు. అవతారం పెద్ద కొడుకు సీనిగాడు. వాడికి తొమ్మిదేళ్ళు. అప్పుడప్పుడే లోకజ్ఞానం తెలిసివస్తోంది.

ఆ సమయంలో అవతారం కూడా యింట్లోనే వున్నాడు. కొడుకు అడిగిన ప్రశ్న శూలంలా అతని గుండెల్లో గుచ్చుకుంది.

## పెట్టి పుట్టని వాళ్ళు

మిగిలిన ముగ్గురు కూడా మారాం చెయ్య సాగారు.

నేరం చేసిన వాడిలా తలొంచుకున్నాడు అవతారం.

"ఈ సారి పండక్కి తప్పకుండా ఏదోటి వండు తాన్లే బాబూ!" అంది ఆదిలక్ష్మి పిల్లల్ని బుజ్జగిస్తూ.

ఈ సారి పండక్కి ఏమీ వండటం సాధ్యం కాదని ఆమెకి తెలుసు. కాని ఏదో రకంగా పిల్లల్ని సముదాయించాలన్న వుద్దేశ్యంతో అలా అంది

"కొత్త బట్టలు కూడా కుట్టించాలి" అన్నాడు రెండోవాడు. వాడి ముద్దుపేరు నానిగాడు.

"అలాగే" అంది ఆదిలక్ష్మి.

"నువ్వన్నిటికీ అలాగే అంటావు. ఏమీ చెయ్యవు. ఉత్త అబద్ధాలు" అన్నాడు మళ్ళీ నానిగాడే.

కొడుకు మాటలు విని, సహించి వూరుకోగలిగింది సహనంతో భూదేవిని మించిన ఆ కన్నతల్లి.

తల్లి మాటల మీద ఆ పిల్లలకెవ్వరికీ విశ్వాసం లేదు. వాళ్లని తాత్కాలికంగా వూరుకోబెట్టటానికి ఎప్పుడూ ఏవో వాగ్దానాలు చేస్తుంటుంది. ఏవో ఆశలు చూపిస్తుంది ఆదిలక్ష్మి. కాని వాటిని తీర్చే అవకాశం ఆమెకుండదు

నానిగాడి వయసు ఏడు సంవత్సరాలే. జిత్తులమారి గడుసువాడు.

తలవంచుకుని కూచున్న తండ్రి దగ్గరకెళ్లి "సంకురాతిరి పండక్కి పప్పులు వండాలి. కొత్త బట్టలు కుట్టించాలి." అన్నాడు చెయ్యి పుచ్చుకొని లాగుతూ.

"అలాగే" అన్నాడు అవతారం నీరసంగా.

"నిజంగా" రెట్టించాడు నానిగాడు.

"నిజంగా"

"ఒట్టు!"

"ఒట్టు అనలేక పోయాడు అవతారం. నాని గాడు ఒట్టు వెయ్యమని అడగటంలోనే తండ్రి మీద వాడికెంత నమ్మకం వుందో తెలిసి పోయింది. అలాంటప్పుడు ఒట్టు వేసి కూడా మాట నిలబెట్టుకోకపోవటం మరింత అసహ్యంగా వుంటుంది. మాట నిలబెట్టుకోగలనన్న ధైర్యం వున్నప్పుడే ఒట్టు వెయ్యాలి. ఆ ధైర్యం లేదు గనకనే ఒట్టు అనలేక పోయాడు అవతారం.

"నాకు తెలుసు మీవన్నీ దొంగ మాటలు" అనేశాడు నానిగాడు. తండ్రి ఒట్టు అనక పోవటంతో అప్పుడే వాడి ముఖంలో విచార రేఖలు అలుముకొనసాగాయి. మిగిలిన ముగ్గురు కూడా దీనంగా చూడసాగారు తండ్రివంక.

అది చూసి భరించలేక పోయాడు అవతారం. ఆ క్షణంలో అతనిలో ఏదో వుద్రేకం ప్రవేశించింది. నానిగాడి చెయ్యి తీసుకుని వాడి చేతిలో చెయ్యి వేసి 'ఒట్టు' అన్నాడు.

"ఒట్టా!" అన్నాడు నానిగాడు నమ్మలేనంత ఆశ్చర్యంగా.

"ఒట్టు" అనేసి వెంటనే లేచి బైటికి వెళ్ళి పోయాడు అవతారం.

(ఇంకా వుంది)

# పెట్టిపుట్టని వాళ్ళు



చంద్రం

పెద్దకథ

తండ్రిమాట విన్నతర్వాత పిల్లల ముఖాలు సంతోషంతో అప్పుడే విచ్చిన తామర పువ్వుల్లా కళకళలాడివాయ్.

బైటికి వెళ్ళిన అవతారం ఏ పనీ లేకపోయినా బజార్లన్నీ వెడతిరిగేశాడు.

తను ఒట్టు అనగానే పిల్లల మొహాల్లో కనిపించిన తృప్తి, ఆనందం... ఎప్పుడూ వాటిని అలాగే చూడగలిగితే హాహా... ఏమైనాసరే ఈ సారి మాట నిలబెట్టుకోవాలి అనుకున్నాడు అవతారం.

కాని, ఎలా ?

అమ్ముకోటానికి యింట్లో ఉపయోగపడేవేమీ లేవు. అప్పు తీర్చే అవకాశం లేని తను అప్పు చెయ్యాలనుకోవటం కోరి కొరివితో తలగోక్కున్నట్టేఅవుతుంది. అసలు అప్పు చెయ్యాలనుకుంటే మాత్రం తనకిచ్చే వాడెవడు ?

మరి ఎలా ?

పిల్లలు కోరిన ఒక్క కోరిక, సాధారణమైన కోరిక తీరుస్తానని ఒప్పుకొని, ఒట్టు వేసి తీర్చలేక పోతే వాళ్ళకి మొహం ఎలా చూపించ గలుగుతాడు ? ఆ పరిస్థితిలో యింకతను బ్రతకటమే వ్యర్థం. నిజానికి యిలాంటివన్నీ వాళ్ళచేత అడిగించుకొని తీర్చవలసిన అవసరాలు కావు. తనే ఎప్పటికప్పుడుగుర్తించి తీరుస్తుండాలి. ఆ బాధ్యత తనదే.

బాగా ఆలోచించాడు అవతారం.

సంక్రాంతి పండుగ వచ్చేది జనవరిలో. అంటే కొత్త సంవత్సరంలో. సంవత్సరంలో ఒకసారి 'ఫెస్టివల్ అడ్వాన్సు' తీసుకోవచ్చు. జరుగుతున్న సంవత్సరంలో ఎప్పుడో అడ్వాన్సు తీసేసుకోవటం, ఖర్చు పెట్టెయ్యటం కూడా జరిగిపోయింది. జనవరి ఒకటి నుండి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. కాబట్టి మళ్ళీ 'ఫెస్టివల్ అడ్వాన్సు'కి దరఖాస్తు పెట్టుకోవచ్చుతను.

సంక్రాంతికి ఫెస్టివల్ అడ్వాన్సు కావాలని దరఖాస్తు పెట్టాడు అవతారం.

పద్మవ్యూహంలో సైంధవుడిలా ఆదిలోనే అడ్డు అడ్డుపడ్డాడు అయ్యగారు.

"వంద రూపాయలు అడ్వాన్సు తీసుకొని ఏం చేస్తావ్ మిష్టర్ అవ్‌టారం ?" అని ప్రశ్నించారు అయ్యగారు యింగ్లీషులో.

"నా శ్రాద్ధం పెట్టుకుంటాను" అనందామనుకున్నాడు అవతారం. కాని ఏళ్ల తరబడి అధికారుల ఎదుట వినయ విధేయత అభినయిస్తున్న గుమాస్తా

(గత సంచిక తరువాయి)

అవతారం అలా అనలేక పోయాడు.

"పిల్లలకి కొత్తబట్టలు కుట్టించాలిసార్ ?" అన్నాడు. వినయ విధేయతలు పుట్టి పడుతున్న స్వరంతో, చేతులు నలిపేసుకుంటూ.

"ఆల్‌రైట్" అన్నారు అయ్యగారు.

"హమ్మయ్య" అనుకున్నాడు అవతారం.

సంక్రాంతి కని పెట్టుకున్న దరఖాస్తు గ్రాంటు అయింది. కాని, సంక్రాంతి వెళ్లిన వారం రోజులకు గాని డబ్బు చేతికి రాలేదు.

సంక్రాంతి పండుగనాడు అవతారం యిల్లు చేపల మార్కెట్ చేసి పారేశారు అతని పిల్లలు.

అవతారం ఎంతో ఓర్పుగా పిల్లల్ని బుజ్జగించాడు.

"సంక్రాంతి, దీపావళి, ఉగాదీ... యివే కాదు బాబూ పండగలంటే మనం ఎప్పుడు పిండి వంటలు చేసుకొని, కొత్త బట్టలు కట్టుకొని, సంతోషంగా ఉంటామో అప్పుడే మనకు పండుగ" అని చాలా రకాలుగా పండుగలు గురించి చెప్పి చూశాడు అవ అవతారం.

అతని మాటల్లోని సారాంశం పిల్లలకి బోధపడిందో లేదో తెలీదు గానీ రెండు రోజులు గోలపెట్టి మూడోరోజు వూరుకున్నారు.

డబ్బు చేతికి వచ్చిన రోజున రాత్రి పిల్లలంతా నిద్రపోయిం తర్వాత అవతారం, ఆదిలక్ష్మి కూచున్నారు. పిల్లల్ని సంతోష పెట్టటానిగ్గాను ఈ వంద రూపాయలు ఎలా ఖర్చుపెట్టాలి అన్న విషయం గురించి చాలా రాత్రి వరకూ తర్జన భర్జనలు జరిపారు. ఎన్నో ప్రతిపాదనలు చేశారు. చివరికి ఈ విధంగా అమలు పర్చాలని తీర్మానించుకున్నారు.

ఆదిలక్ష్మికి, కట్టుకోటానికి సరైన బట్టలు లేవు. కాబట్టి ఆమెకు చీరా, జాకెట్టు తీసుకోవాలి.

నలుగురు పిల్లలకి ఒక్కొక్కడికీ ఒక్కొక్క జత చొప్పున బట్టలు కుట్టించాలి.

అవతారాని గ్గూడా సరైన బట్టలేవు. కాని ఈ సారికి అతన్ని వదిలెయ్యటం జరిగింది. లేకపోతే డబ్బులు చాలవు.

గారెలు వండుకోవాలి.

పులిహోర, సేమ్యా పరమాన్నం చేసుకోవాలి.

ఆ సాయంత్రం అందరూ సరదాగా సినిమాకి వెళ్లాలి.

ఇవన్నీ ఆ వంద రూపాయల్లోనే సరిపెట్టుకోవాలి. అంచేత ఫలానా దానికింత, ఫలానాదీనికింతా అవిఅన్నీ విడివిడిగా ఒక కాగితం మీద నోట్ చేసుకోవడం గూడా జరిగింది.

అనుకున్న ప్రకారం ఆదిలక్ష్మికి చీరా జాకెట్టు తీసుకున్నారు. నలుగురు పిల్లలకీ నాలుగు జతల బట్టలు కుట్టించారు.

* * *

ఒక ఆదివారం నాడు ఉదయం—

నలుగురు పిల్లలకీ తలంటి స్నానం చేయించింది ఆదిలక్ష్మి.

అప్పుడే కొత్త బట్టలు కట్టేసుకుంటామన్నారు పెద్ద పిల్లలిద్దరూ.

"ఇప్పుడే కట్టేసుకుంటే నలిగి పోతాయ్. సాయంత్రం సినిమాకి వెళ్తాం కదా. మధ్యాహ్నం కట్టుకుందురుగాని" అంది ఆదిలక్ష్మి.

"సరే" అన్నారు సినిమాక్కూడా వెళ్తాం అన్న ఆనందంలో వాళ్ళు.

అవతారం దగ్గర కూచొని సాయం చేస్తుండగా పొయ్యి దగ్గర కూచుంది ఆదిలక్ష్మి.

గారెలు అయిపోయినయ్.

పులిహోర కూడా పూర్తైంది.

సేమ్యా అవుతూ వుండగా బైట ఆడుకుంటున్న పెద్ద కుర్రాడు "నాన్నోయ్" అని కేకవేశాడు.

"ఏవిటో"అని గబగబా బైటికివెళ్లాడు అవతారం.

ఇంటి ముందు రిక్షా ఆగింది.

రిక్షాలోంచి జయలక్ష్మి, ఆమె నలుగురు పిల్లలూ బిలబిలమంటూ దిగుతున్నారు.

రెండేళ్లక్రితం వచ్చి, తనకీ, పిల్లలకీ బట్టలు పెట్టలేదని అలిగి వెళ్లి పోయిన అవతారం ఏకైక తోబుట్టువు జయలక్ష్మి.

"కులాసా అమ్మా"? అన్నాడు అవతారం సంభ్రమంగా.

"కులాసా అన్నయ్యా" అంది జయలక్ష్మి.

"అత్తయ్య అత్తయ్య" అంటూ హుషారుగా కేకలు వెయ్యసాగారు పిల్లలు.

ఈ హడావిడికి ఆదిలక్ష్మి కూడా బైటికొచ్చింది.

అప్పటికే చెల్లెలి చేతిలోని చంటివాణ్ణి అందుకొని ముద్దులాడసాగాడు అవతారం.

రాకరాక వచ్చిన ఆడపడుచుని చూసి ఆదిలక్ష్మి కూడా సంతోషపడింది. వెంటనే లోపలికెళ్లి చెంబుతో నీళ్లు తెచ్చి యిచ్చింది.

కాళ్లు కడుక్కొన్న జయలక్ష్మి "ఇదేంటన్నయ్యా బంగారం లాంటి ఆ యిల్లు వదిలేసి ఈ యిరుకు సందులో కొచ్చి పడ్డారు. వీరింకా అక్కడే వున్నా

రనుకొని, తిన్నగా అక్కడికే వెళ్ళాను. ఆ ఎదురింట్లో వున్నావిడ వీరిక్కడికి మారి పోయారని గుర్తులు చెప్పింది. ఐనా యిల్లు పట్టుకోవటం కష్టమై పోయింది. అదీ గుమ్మంలో మన సీనిగాణ్ణి చూసి యిక్కడ ఆగాను గాని, లేకపోతే యింకా ముందుకి పోయేదాన్ని!'' అంది ఆయాస పడిపోతూ జయలక్ష్మి.

అప్పటికే సమయం పదకొండు గంటలైంది.

పిల్లలంతా ఆవురావురుమంటున్నారు.

''ప్రొద్దు టెప్పుడు బయల్దేరారో భోంచేద్దురు గాని రండి'' అంది ఆదిలక్ష్మి.

''పదే'' అన్నాడు అవతారం.

అవతారానికి చెల్లెలంటే ఎంతో అభిమానం. పుట్టింటి తరపు నుంచి ఆమె పొందవలసిన ఆదరణ పొందలేక పోతోందని అతను బాధ పడుతుంటాడు. అందుక్కారణం తన అసమర్థతే అని విచారిస్తుంటాడు.

పిల్లలంతా వంటింట్లో పోయి కూచున్నారు.

''అందరూ ఒక్కసారే కూచుంటే కంచాలు చాలవు. ముందు అత్తయ్యా వాళ్ళు కూచుంటారు. తర్వాత తిందురు గాని'' అంది ఆదిలక్ష్మి

పెద్ద పిల్లలిద్దరూ తల్లివంక రుసరుస చూస్తూ బైటికి వెళ్ళి పోయారు.

చిన్న పిల్లల్ని ముందు గదిలోకి తీసుకుపోయి కబుర్లు చెప్పసాగాడు అవతారం.

''వాళ్ళని కూడా కూచోనివ్వక పోయావా వదినా'' అంది జయలక్ష్మి.

''ఒద్దులేవమ్మా అల్లరి చేసి పారేస్తారు'' అంది ఆదిలక్ష్మి.

ఒక్కొక్క వంటకాన్ని రుచి చూస్తూ ''మేం వస్తున్నట్లు మీకు ముందే తెలిసిందేమిటి వదినా. పిండివంటలు కూడా చేసి అట్టే పెట్టావ్!'' అంది తృప్తిగా నవ్వుతూ జయలక్ష్మి.

ఆదిలక్ష్మి చిన్నగా నవ్వేసి వూరుకుంది.

ఇంకా కావాలంటే ఇంకా కావాలని జయలక్ష్మి పిల్లలు పోటీలు పడి గారెలూ బూరెలు పులిహోర వూదిపారేశారు. సేమ్యా పరమాన్నం గ్లాసుల్లో పోయించుకొని మంచి నీళ్ళు తాగినట్లు గ్లాసు మీద గ్లాసు పట్టించేశారు.

జయలక్ష్మి క్కూడా వంటకాలు బాగా నచ్చినయ్ ''చాలా రుచిగా వున్నాయి వదినా!'' అని వదినగార్ని మెచ్చుకుంది.

''ఇంకాస్త, ఇంకాస్త'' అంటూ క్సొసరి కొసరి తినిపించింది జయలక్ష్మిని ఆదిలక్ష్మి.

''చాలు చాలు'' అంటూనే సాధ్యమైనంత ఎక్కువగా తిని, తృప్తిగా త్రేన్చింది జయలక్ష్మి.

జయలక్ష్మి ఆమె పిల్లలూ భోజనాల దగ్గర నుంచి లేచేటప్పటికి ఖచ్చితంగా పన్నెండు గంటలైంది.

ముందు గదిలో ఆకలికి మెలికలు తిరిగి పోతున్న పిల్లల్ని చూసి అవతారం అనుభవించిన బాధ వర్ణనాతీతం.

''ఇంక మీరు రండి'' అని కేక పెట్టింది. భర్తనుద్దేశించి ఆదిలక్ష్మి. అంతవరకు హృదయములో అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నా నిండు కుండలా తొణక్కుండా వుంది ఆదిలక్ష్మి.

జయలక్ష్మి పిల్లల్ని తీసుకొని ముందు గదిలోకి వెళ్ళింది.

పిల్లల్ని తీసుకొని వంటగదిలోకి వచ్చాడు అవతారం వరసగా కంచాలు ముందు కూచున్నారు.

అందరి కంచాల్లోను ఒక్కొక్క గారె, గుప్పెడు పులిహోర వడ్డించింది. ఆదిలక్ష్మి. ఎందుకైనా మంచిదని వంటగదికీ ముందు గదికీ మధ్యనున్న తలుపులు దగ్గరగా చేరవేసి వచ్చింది.

చిన్న పిల్లలిద్దరూ కంచాల్లో వున్నది తినసాగారు. సీనిగాడు, నానిగాడు తల్లివంక ప్రశ్నార్థకంగా చూడసాగారు.

''తినండి'' అంది ఆదిలక్ష్మి.

''ఒక్కొక్కటేనా?'' అన్నాడు సీరియస్‌గా నానిగాడు.

''అలా అనగూడదు బాబూ! అత్తయ్య వాళ్ళు వచ్చారుగా'' అన్నాడు సాధ్యమైనంత నెమ్మదిగా అవతారం.

''అత్తయ్యా వాళ్ళు వస్తే!''నిలేశాడు నానిగాడు.

''అందరికీ సరిపోవాలిగా మరి'' అంది అనునయిస్తున్నట్లు ఆదిలక్ష్మి.

''చాలా పండావుగా!''

వాళ్ళకెలా నచ్చ చెప్పాలో అర్థం కాలేదు ఆదిలక్ష్మికి.

తన కంచంలో వున్న ఒక్క గారే తీసి నానిగాడి కంచంలో వేశాడు అవతారం. అది చూసి సీనిగాడు కూడా తండ్రివంక చూశాడు. పులిహోర తీసి సీనిగాడి కంచంలో వేశాడు.

''అల్లరి చేయకండా తినండి బాబూ!'' అన్నాడు ప్రాదేయ పడుతున్నట్టు.

పిల్లలచేత అల్లరి పడటం వాళ్ళకేం కొత్తకాదు. కాని జయలక్ష్మి ముందు యిలాంటి విషయాల్లో అల్లరి పడ్డం ఆ దంపతులకి యిష్టం లేదు.

ఏమనుకున్నాడో ఏమో నానిగాడింక మాట్లాడలేదు.

సీనిగాడు కూడా తినడంలో లీనమై పోయాడు.

కాస్సేపక్కడే కూచొని, తర్వాత చెయ్యి కడుక్కొని, లేచి పోయాడు అవతారం.

చిన్న పిల్లలిద్దరికీ 'ఇదేమి'టని అడిగే వయసు లేదు. అంచేత మాట్లాడకుండా కంచంలో వేసింది తిన్నారు.

పెద్ద పిల్లలిద్దరూ గుర్తు తెలిసిన వాళ్ళవటం వల్ల వాళ్ళతోనే పెద్ద యిబ్బందై పోయింది అవతారానికీ. ఆదిలక్ష్మికీ. సీనిగాడు కాస్త ఫరవాలేదు. చెప్తే వింటాడు. నానిగాడు అలా కాదు. ప్రతీదానికి ఆరాలు తీసి, నిలేసి అడుగుతాడు. కొన్ని సందర్భాల్లో అలిగి అన్నం కంచం ముందుకి గెంటేసి, బైటికి వెళ్ళిపోయిన సంఘటనలు కూడా వున్నాయ్. అంచేత



వాడంటే జడుస్తుంటారా తల్లితండ్రులు. వాళ్ళు చేసుకున్న పుణ్యమనాలో, మరోటనాలో తెలీదుగాని భోజనాల దగ్గర యింకేమీ గొడవ పెట్టలేదు నానిగాడు.

చేతులు కడుక్కుని లేచి పోయారుగాని, పెద్ద పిల్లలిద్దరికీ ఏమీ తృప్తి కలగలేదు.

పిల్లలు నలుగురూముందుగదిలోకి వెళ్ళిపోయారు.

అవతారం ఆదిలక్ష్మి రహస్యంగా కాస్సేపేదో మాట్లాడుకున్నారు వంటగదిలో.

మధ్యాహ్నం కాస్త నడుం వాలుస్తానని చెప్పి ఒక వారగా చాప పరుచుకొని పడుకుంది జయలక్ష్మి.

పిల్లలంతా ఒక దగ్గిర గుంపుగా చేరి ఆడుకోసాగారు.

మూడు గంటలవేళ నానిగాడు తల్లిదగ్గరకొచ్చి "కొత్త బట్టలు బైటికి తియ్యి. కట్టుకుంటాం" అన్నాడు.

వెంటనే ఆదిలక్ష్మి వాడ్ని రెక్కపుచ్చుకుని

# పెట్టి పుట్టని వాళ్ళు

పెరట్లోకి తీసికెళ్ళి పోయింది.

"కొత్త బట్టలు యివ్వాళ వద్దు నానీ. తర్వాత కట్టుకుందురు గానీ" అంది నెమ్మదిగా.

"ఏం సినిమాకెళ్ళవద్దా మరి!" అన్నాడు అమాయకుడు నానిగాడు.

"అత్తయ్యా వాళ్ళు వచ్చారుగా మరి?" అంది ఆదిలక్ష్మి.

"అత్తయ్యా వాళ్ళు వస్తే సినిమాకెళ్ళగూడదా?'

"ఎలా వెళ్తాం వాళ్ళు మన చుట్టాలు కదా! వాళ్ళందర్నీ యింట్లో వదలిపెట్టి మనం సినిమా కెళ్ళి పోకూడదు."

"అయితే పోనీ వాళ్ళని కూడా మనతో సినిమాకి తీసికెళ్దాం."

ఆదిలక్ష్మికి సహనం పట్టుతప్పి పోయింది. 'ఇలాంటి బాధలు పగవాడిక్కూడా వద్దు భగవంతుడా!' అనుకుంది తెలిసీ తెలీని పిల్లలు. నయగాన చెపితే వినరు. కొడితే ఏడుస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు వాళ్ళని కొట్టటానికి చేతులు కూడా రావు. కాని, కొట్టకపోతే పరువు దక్కనివ్వరు.

'చెప్తుంటే నీక్కాదు. మొండి ప్రశ్నలన్నీ వేస్తావ్?" అంది కాస్త కోపంగా ఆదిలక్ష్మి. పొద్దున కూడా చెప్పావుగా యివాళ సినిమా కెళ్దామని."

"అవును, యిప్పుడొద్దంటున్నానుగా. మాట వినిపించుకోవే!"

"నువ్వెప్పుడూ అంతే"—

"ఇంకోసారెప్పుడేనా వెళ్దాంలే నానీ!' అంది మళ్ళీ అనునయిస్తున్నట్టు గానే ఆదిలక్ష్మి.

కాని నానిగాడు అదేం వినిపించుకోలేదు. "నాకదేం కుదర్దు. నా బట్టలు నాకు తీసిచ్చేయ్." అంటూ మారాం చెయ్యసాగాడు.

ఆదిలక్ష్మికింక కోపం ఆగలేదు.

"మొండి వెధవా. ముద్దిస్తుంటే మరీ నెత్తికెక్కుతున్నావ్. చెప్పిన మాట వింటావా లేదా?" అంటూ నెత్తిమీద ఒక్క మొట్టికాయ మొట్టింది.

దాంతో పౌరుషం వచ్చింది నానిగాడికి. స్వరం కాస్త హెచ్చించి— "ఇందాకా అంతే. అన్నిగారెలొండి ఒక్కొక్కటే పెట్టావ్. ఇప్పుడు . . . " అని యింకా ఏదో అనబోయాడు.

"నోర్మూయ్యరా వెధవా" అని యింకో మొట్టికాయ కాస్త గట్టిగానే తగిల్చింది.

బుర్ర అదిరింది. నానిగాడికి. ఏడుపు లంకించుకున్నాడు.

"నోరెత్తావంటే చంపేస్తాను. మూసెయ్ నోరు." అంటూ అందుబాటులో ఉన్న ఒక్కర్ర ముక్క చేతిలోకి తీసుకుంది.

ఆ కర్ర ముక్కతో రెండు వడ్డించిం తర్వాత నోరు మూసేశాడు నానిగాడు.

"కిక్కురు మనకుండా పోయి వాళ్ళతో కలిసి ఆడు ఆడుకో. ఆడుకుంటావా?"

ఆడుకుంటానన్నట్టు బుర్రవూపి, అక్కణ్ణించి పిల్లలంతా ఉన్న చోటికి వెళ్ళిపోయాడు నానిగాడు.

పొంగి వస్తున్న దుఃఖాన్ని బలవంతాన ఆపుకొని, తనూ లోపలికి వెళ్ళిపోయింది ఆదిలక్ష్మి.

బట్టలేసుకుని బజారువెళ్తూ సీనిగాణ్ణి గూడా తనవెంట తీసుకెళ్ళాడు అవతారం.

దార్లో ఒకపది పైసలు పకోడీలు కొనిచ్చి, కాస్సేపు ఆ మాటా ఈ మాటా చెప్పి, సినిమా గురించి కొత్త బట్టలు గురించీ ఆ రోజున పేచీ పెట్టొద్దని గడ్డం పుచ్చుకొని బ్రతిమలాడాడు అవతారం సీనిగాణ్ణి.

పకోడీలు తినేసి 'అలాగే' అన్నాడు సీనిగాడు.

ఆ పూటకి కావలసిన కూరగాయలు కొనుక్కొని యింటికి తిరిగివచ్చాడు అవతారం.

రెండోరోజు సోమవారం.

ప్రొద్దున్నే చద్దన్నాలు తినేసి బడికి వెళ్ళిపోయారు సీనిగాడు, నానిగాడు.

ఆ రోజే తను వెళ్ళిపోతానని చెప్పింది జయలక్ష్మి ఆ మాట రాత్రే చెప్పింది మాటల సందర్భంలో.

"మిమ్మల్ని చూసి చాలా కాలమైంది కదా అని



కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి
"పేల్ మాయిల్ మందు"
నల్లరంగు, ఎర్రరంగు, పొడలు, దద్దుర్లు, గజ్జి
మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వివిధ
పుట్టించు రణములు పోవలెను
దీర్ఘకాల వర్షలోనముల ఉత్తమ నివారిణి
వివరములకు
వైద్యుడాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు
5/22, పేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.


డా॥ వరదా నారాయణమూర్తి, RMP
శ్రీ సుబ్రమణ్య
ఆయుర్వేద కెమికల్ ఇండస్ట్రీస్
విజయవాడ-1
నారిచే
"ఆయుర్వేద పద్ధతులతో శ్రేష్ఠమైన మూలికలతో తయారు చేయబడిన అత్యుత్తమ ఔషధములు.
ఆనధ్వంసి
పాదములో ఆనలు, మడమ శూలలు, నారికురుపులను మాన్పును.
అర్శిన్
విరోచనము నుండి రక్తము పడుట, చర్మము బొబ్బలుటు దురదగా ఉండుట మొల్లలు, వెలిమొల్లలు హరించును.
నెరోవ ఫిక్స్
నరముల బలహీనత, ధాతు పుష్టికి. సంపూర్ణ దేహ ఆరోగ్యమునకు ఆయుర్వేద ఔషధము.
ఫైర్‌నాల్
కాలిన కురుపులు, పుండ్లకు, కాళ్ళపగుళ్ళు, కాళ్ళు పాచిన, మాన్పును.
హాపీలాక్స్
సుఖవిరోచనములకు ఆయుర్వేద బిళ్లలు.
పిల్లలకు-1 బిళ్ళ, పెద్దలకు-2 బిళ్లలు
TK
సోల్ డిస్ట్రిబ్యూటరును:
మాతృశ్రీ ఏజన్సీస్ విజయవాడ-2

# కరణత్రయ తపస్సు - ధర్మపథం

అడవుల్లో ఏకాంతవాసం చేస్తూ, ఉపవాసాలతో శరీరాన్ని కృశింప జేయడం మాత్రం తపస్సని అనిపించుకోదు. తపస్సుకు ప్రధాన లక్ష్యం ఏకాగ్రంగా ఉండటం. దానికి త్రికరణాలనూ స్వాధీనంలో ఉంచుకోవడం అవసరం. మనస్సు, వాక్కు, శరీరం అనే మూడున్నూ, కరణాలని ప్రసిద్ధి. వాటి ననుసరించి ఆచరించబడే తపస్సున్నూ మానసం, వాఙ్మయం, శారీరం అని మూడువిధాలు.

దేవతలను, ద్విజులను గురువులను విద్యావేత్తలను పూజించడం, శుచిగా ఉండడం, సత్ప్రవర్తన కలిగి ఉండడం, బ్రహ్మచర్యం, హింస చెయ్యకుండా ఉండడం శరీర సంబంధమైన తపస్సుకు లక్షణాలని

'దేవ ద్విజ గురు ప్రాజ్ఞ
పూజనం శౌచ మార్జవమ్,
బ్రహ్మచర్య మహింసా చ
శారీరం తప ఉచ్యతే'

అనే శ్లోకం తెలియ జేస్తున్నది.

'అను ద్వేగకరం వాక్యం
సత్యం ప్రియ హితం చ యత్,
స్వాధ్యాయా ధ్యయనం చైవ
వాఙ్మయం తప ఉచ్యతే.'

అనే శ్లోకాన్ని బట్టి యితరుల మనస్సుకు నొప్పి కలిగించకుండా సంభాషించడం, సత్యాన్నీ, ప్రియమైనదాన్నీ, హితంగా ఉండేదాన్నీ మాటాడుతూ ఉండడం, వేదాధ్యయనం చెయ్యడం వాక్సంబంధమైన తపస్సని తెలుస్తూ ఉన్నది.

''మనః ప్రసాద స్సౌమ్యత్వం
మౌన మాత్మ వినిగ్రహః,
భావ సంశుద్ధి రిత్యేతత్
తపో మానస ముచ్యతే.''

అనే శ్లోకాన్ని అనుసరించి మనస్సు ప్రసన్నంగా ఉండుట, సౌమ్యమైన స్వభావం, ఆత్మ నిగ్రహం, అంతః కరణ పరిశుద్ధి— అనేవి మనస్సుకు సంబంధించిన తపస్సునకు లక్షణాలని తెలుస్తున్నది.

కరణ త్రయానికి సంబంధించిన యీ లక్షణాలు కల తపోనియమం ఉన్నవాడు దేనినయినా సాధించగలరు.

బులుసు వేంకటరమణయ్య



## పెట్టి పుట్టని వాళ్లు

ఒకసారి చూసిపోదామని అనుకోకుండా బయల్దేరి వచ్చాను. మరుసటి రోజునే తిరిగి వచ్చెయ్యమని ఆయన చెప్పారు. ఇవ్వాళ వెళ్లకపోతే మళ్లీ ఆయనకి కోపం వస్తుంది'' అంది జయలక్ష్మి.

మాట వరసకి, అనకపోతే బావుండదని, ''ఇంక రెండ్రోజులుండమ్మా'' అని అన్నారు గాని ఎక్కువగా బలవంత పెట్టలేదు అవతారం, ఆదిలక్ష్మి.

సాయంత్రం బండెతే పిల్లల్తో యిబ్బందిగా ఉంటుందని తొమ్మిది గంటల బండికే ప్రయాణమైంది జయలక్ష్మి.

కాళ్లకి పసుపు, ముఖాన కుంకుమబొట్టూ పెట్టి, కొత్తచీరా, జాకెట్టు కట్టుకోమని యిచ్చింది ఆదిలక్ష్మి జయలక్ష్మికి.

పెట్టెలోంచి నాలుగు జతల బట్టలూ తీసి, జయలక్ష్మి పిల్లలకి తనే స్వయంగా తొడిగింది, ఆదిలక్ష్మి.

''ఇప్పుడివన్నీ ఎందుకు వదినా ?'' అని పైకి అందిగాని, అన్నయ్య యింత జల్సాగా అందరికీబట్టలు పెడ్తాడనుకోలేదు. ''పెద్దపిల్లలిద్దర్నీ కూడాతీసుకు రావల్సింది'' అని లోపల బాధపడింది జయలక్ష్మి.

పోయినసారి బట్టలు పెట్టలేదని జయలక్ష్మి అలిగి వెళ్లి పోవటం అవతారానికి గుర్తుంది. ఆదిలక్ష్మికీ గుర్తుంది.

''పోయినసారి నువ్వు పిల్లల్తో వచ్చినప్పుడు ఏవీ పెట్టలేక పోయాం. రాకరాక వచ్చావు. ఈ సారిగూడా ఏవీ పెట్టకపోతే నలుగురూ ఏమను కుంటారు'' అంది ఆదిలక్ష్మి ఆపసపడుచుతో.

వయసులో కాస్త తేడాలు ఉన్నా అవతారం పిల్లలకని కుట్టించిన బట్టలు కాస్త అటూ యిటూగా జయలక్ష్మి పిల్లలకి సరిపోయినయ్.

కొత్తచీరె కట్టుకొని, జాకెట్టు తొడుక్కుంటూ ''మనిద్దరాదీ ఒకటే కదొదినా. ఈ జాకెట్టు యింత బిగువుగా కుట్టించావేం ?'' అందియిబ్బందిగా మొహం పెట్టి జయలక్ష్మి.

ఆదిలక్ష్మి కావాలని జాకెట్టు బిగువుగా కుట్టించుకుందో, లేక ఆ జాకెట్టు ఆదికి ఆమె శరీరం చిక్కిపోయిందో అంత వరకు గమనించనేలేదు జయలక్ష్మి.

''రెండ్రోజులుండమంటే ఉండ నంటుంటివి. ఉన్న పళంగా మనకి బట్టలెవరు కుట్టి పెట్తారు చెప్పూ !'' అంది ఆదిలక్ష్మి. కొత్త చీర కట్టుకున్న జయలక్ష్మి వంకా, కొత్త బట్టలు తొడుక్కున్న ఆమె పిల్లల వంకా మార్చి మార్చి చూస్తూ.

రెండు రిక్షాలు పిల్చుకొచ్చాడు అవతారం.

ఒక రిక్షాలో జయలక్ష్మి చిన్న పిల్లలిద్దరూ ఎక్కారు.

రెండో రిక్షాలో పెద్ద పిల్లలిద్దరూ, అవతారం ఎక్కారు.

గుమ్మంలో నిల్చున్న ఆదిలక్ష్మితో ''వెళ్లొస్తా వదినా ?'' అంది జయలక్ష్మి రిక్షాలు కదుల్తుండగా.

''మంచిదమ్మా జాగ్రత్తగా వెళ్లిరండి'' అనేసి గిరుక్కున వెనక్కి తిరిగి పోయింది ఆదిలక్ష్మి.

అంత వరకూ బలవంతంగా ఆపుకున్న కన్నీళ్లు ఒక్కసారే పెల్లుబికి బైటికి వచ్చేసినయ్.

ఆమె వెనకే బోసి మొలల్తో నిలబడి, అమాయకంగా చూస్తున్న చిన్నపిల్లలిద్దర్నీ రెండు చేతుల్తో ఒక్కసారే అక్కున చేర్చుకొని, వెక్కి వెక్కి ఏడ్చింది ఆదిలక్ష్మి.

సినిమా కని అట్టే పెట్టిన డబ్బుల్తో చెల్లెలికీ, పెద్ద మేనళ్లలిద్దరికీ టిక్కెట్టు కొని, అందర్నీ బండెక్కించి, అట్నుంచటే ఆఫీసుకు వెళ్లిపోయాడు అవతారం.

స్కూలు నుంచి తిరిగి వచ్చి, కొత్త బట్టలు గురించి ప్రశ్నించిన పెద్ద పిల్లలిద్దరికీ ఆ తల్లి తండ్రులు ఏం సంజాయిషీ చెప్పుకుంటారు ఎలా సముదాయిస్తారు ?— అన్న ప్రశ్నలకి సమాధానం రచయితే చెప్పనక్కర్లేదు. ఆ మాత్రం పాఠకులు ఊహించుకోగలరు. రచయితే చెప్పాలనుకుంటే కథ మరి కాస్త పొడిగించటం అవుతుంది తప్ప, ఈ కథకి అదేంత మాత్రం ముగింపు కాదు.

ఐతే మరో ముఖ్యమైన విషయం చెప్పవలసి ఉంది.

ఫెస్టివల్ అడ్వాన్సు పేరుతో గవర్నమెంటు వారి దగ్గర వంద రూపాయలు అప్పుగా తీసుకున్నాడు అవతారం. వందరూపాయలు ఖర్చై పోయినయ్. ఆ వంద రూపాయల్తో ఒక సుందర స్వప్నం నిర్మించుకొని ఒక్కరోజు—ఒక్కరోజే—పిల్లల్తో ఆనందంగా గడపాలని ఎంతగానో ఆశించాడు అవతారం. అతని ఆశ తీరినా, తీరక పోయినా గవర్నమెంటు వారి దగ్గర తీసుకున్న అప్పు తీర్చక తప్పదు.

ఆ మరుసటి నెలనుంచీ నెలకి ఇరవై రూపాయల చొప్పున ఐదు నెలలు ఐదు ఇరవైలు వందరూపాయలు, జీతంలోంచి కట్ చేసేసుకుంటారు.

ఉద్యోగస్థుడు ఏడాదిలో ఒక్కసారే ఫెస్టివల్ ఎడ్వాన్సు తీసుకోవటానికి అర్హుడు కాబట్టి, మరో కేలండర్ మారేంత వరకూ మళ్లీ ఫెస్టివల్ ఎడ్వాన్సు మాటఎత్తే అర్హతని కోల్పోయాడు అవతారం.